తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
19 సెప్టెంబర్ 2025
పేజీలు : 12



## చదువుకోవాలంటే..
# బురదలో నడవాల్సిందే...

**ఊపిరి బిగపట్టుకొని పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు**

**పాఠశాలకు వెళ్లాలంటే 4కిలోమీటరు నడవాల్సిందే..**

**ఏండ్లు గడుస్తున్న ఎలుగుట్ట తండా అభివృద్ధి శూన్యం**

**ప్రభుత్వాలు మారిన రాత మారని ఎలుగుట్ట తండా..**



**చిలప్ చేడ్,18 సెప్టెంబర్ జనంసాక్షి :** అవస్థలు పడుతూ నడుస్తున్న విద్యార్థులు చదువుకునేందుకు వీరు ప్రతిరోజు ఇలా ఒకటి కాదు..రెండు కాదు..ఏకంగా 4కిలోమీటర్లు బురదలో నడవాల్సిందే. చిలప్ చేడ్ మండలం ఫైజాబాద్ గ్రామ పంచాయతీ పరిధిలో గల ఎలుగుట్ట తండా వాసుల గోస చూడతరమా.. విద్యార్థులు గోడు వినతరమా..అన్నట్లుగా మారింది వీరి దుస్థితి.. ఎన్ని ప్రభుత్వాలు మారి ఎం ప్రయోజనం అభివృద్ధి లేనిదీ అంటున్నారు తండావాసులు. తండా నుండి బయటకు రావాలంటే ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకోవాల్సిందే. ఇగ విద్యార్థులు విషయానికి వస్తే చదువుకోవాలి అంటే.. బురదలో నడవాల్సిందే అంటున్నారు అక్కడి విద్యార్థులు. తండాకు చెందిన 16 మంది విద్యార్థులు ఫైజాబాద్‌లోని ప్రాథమికోన్నత,జిల్లా పరిషత్తు పాఠశాలలో చదువుతున్నారు.వారు పాఠశాలకు వెళ్లాలంటే బురద రోడ్డులో నిత్యం నరకయాతన పడుతున్నారు. బుడి బుడి అడుగులు వేయాల్సిన చిన్నారులు బురదలో 2కిలోమీటర్లు నడవాల్సి వస్తుంది. తండా నుండి మెయిన్ రోడ్డుకు రహదారి బాగులేకపోవడతో విద్యార్థులు,తండావాసులు ప్రతిరోజు ఇబ్బందులు పడుతున్నారు. చిన్న పిల్లలను పాఠశాలకు పంపించాలి అంటే తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. రహదారి అంత వర్షాలకు బురదగా మారడం,అలాగే ఆ రహదారి పక్కనే బావి నిండు కుండను తలపిస్తుండడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎప్పుడు ఏ అపాయం జరుగుతుందోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ బురద రోడ్డు బాధను ఎవరికీ చెప్పుకోవాలో తెలియక కొందరు తల్లిదండ్రులు అయితే ఏకంగా తమ పిల్లలని హాస్టళ్లల్లో చదివిస్తున్నారు.ఈ రహదారి బాగుచేసి బాధలు తీర్చాలని కోరుతున్నారు తండావాసులు..




## మత్తుకు కాదు..
# భవిష్యత్తుకు ప్రాధాన్యం ఇవ్వాలి

**గ్రామీణ ప్రాంతాలకూ విస్తరిస్తున్న డ్రగ్స్ ప్రభావం**

**100, 112కి సమాచారం ఇవ్వండి,రహస్యంగా ఉంచుతాం**

**యువతే దేశ భవిష్యత్తు,మత్తు పదార్థాలకు నో చెప్పండి**

**డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణమే లక్ష్యం**

**జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

**డ్రగ్స్ రహిత అవగాహన గోడ పత్రికను ఆవిష్కరించిన కలెక్టర్, ఎస్పీ**

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 18(జనంసాక్షి):** విద్యార్థులు మత్తుకు కాదు, భవిష్యత్తుకే ప్రాధాన్యతా ఇవ్వాలని, కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, యువతకు పిలుపునిచ్చారు. నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో గురువారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆధ్వర్యంలో డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. కళాశాల విద్యార్థులతో జరిగిన ఈ సమావేశంలో అధికారులు డ్రగ్స్ వాడకం వల్ల కలిగే మానసిక, శారీరక, సామాజిక ప్రభావాలపై విశ్లేషణాత్మకంగా వివరించారు.జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు లోనుకాకుండా తమ భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని సూచించారు. డ్రగ్స్ వాడకం చదువుపై ప్రతికూల ప్రభావం చూపడంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని నాశనం చేస్తుందని, వ్యసనానికి లోనైన వారు నేరాలకు పాల్పడే అవకాశం పెరుగుతుందని ఆయన హెచ్చరించారు. *మిగతా 3లో..*

# కోయిలకొండలో భారీ దొంగతనం

**7 మంది అరెస్టు చేసిన పోలీసులు**




**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 18 (జనం సాక్షి):** మహబూబ్ నగర్ జిల్లా కోయిలకొండ మండ లంలో చోటుచేసుకున్న భారీ దొంగతనంను మహబూబ్‌నగర్ పోలీసులు చేధించారు. ఏడు మంది నిందితులను అరెస్టు చేసి, 3 లక్షల 10 వేల రూపాయలు, ఒక కిలో రోల్డ్ గోల్డ్ చైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. మహ బూబ్ నగర్ రూరల్ సర్కిల్ కార్యాలయంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు గురువారం సాయంత్రం ఈ వివరాలను వెల్లడించారు. ఈ నెల 11వ తేదీ అర్ధరాత్రి కోయిలకొండ మండల కేంద్రంలో స్థానిక రైతు అబ్దుల్ అజీజ్ చౌష్ బజాజ్ షాపులో దొంగతనం జరిగింది. నిందితులు షట్టర్ ఎత్తి, అల్మారా పగులగొట్టి రూ. 4 లక్షల నగదు, ఒక కిలో బరువున్న గోల్డ్ కోటెడ్ గొలుసును దొంగలించారు. ఫి ర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఏడుగురు నిందితులు గురువారం ఉదయం కేశవాపూర్ "x" రోడ్డు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు నేరాన్ని ఒప్పుకున్నట్టు పోలీసులు వెల్లడించారు. అయితే గతంలో ఆ యాజమాని దగ్గరే పని చేసిన వదన్న ఈ దొంగతనానికి ప్రణాళిక రచించాడు. ఈ దొంగతనంలో పాల్గొన్న మోడిపాటి వదన్న (40), ముస్తి శ్రీనివాసులు (34), ముదావత్ సురేష్ అలియాస్ సూర్య (23), కాత్రావత్ సురేష్ (25), మణిమారి శేఖర్ (45), ఉప్పల ఉదయ్‌కుమార్ నాయుడు అలియాస్ నాయుడు (38), సనుగుల రాజేంద్ర ప్రసాద్ (48) లను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కేసును ఛేదించిన పోలీసులకు డీఎస్పీ ప్రశంసించారు. ఈ ఆపరేషన్‌లో ఎస్ఐ తిరుపాజీ, హెడ్ కానిస్టేబుల్ రవి, కానిస్టేబుళ్లైన సతీష్, అజర్, శ్రీనివాసులు, హోం గార్డ్ ప్రవీణ్ కీలకపాత్ర పోషించారు. అధికారుల పర్యవేక్షణలో నిందితులను పట్టుకొని విలువైన ఆస్తిని రికవర్ చేసినందుకు డీఎస్పీ వారిని అభినందించారు.

# గంజాయి సాగు.. నిందితుడు అరెస్ట్



**- గద్వాల సర్కిల్ ఇన్స్పెక్టర్ టంగుటూరి శీను**

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 18 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా బోయలగూడెం గ్రామం గట్టు మండలంలో పత్తి మిరప పంటల్లో 9 గంజాయి మొక్కలను సాగుచేసిన నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ పంపడం జరిగిందని గద్వాల్ సిఐ టంగుటూరు శ్రీను తెలిపారు. ఈనెల 17న నిందితుడు బోయలగూడెం శివారులో తాను కౌలుకు వేసుకున్న పొలంలో మిరప పంట, పత్తి పంటల మధ్యలో ఎవరికి అనుమానం రాకు ండా,అక్రమంగా తన స్వలాభం కొరకు గం జాయి సాగు చేస్తున్నాడని గట్టు ఎస్సై, సిబ్బ ంది, అగ్రికల్చర్ ఆఫీసర్, రెవెన్యూ ఆఫీసర్, పంచాయత్ సెక్రేటరీ కలిసి బోయల గూడెంలోని సర్వేనెంబర్ 382/1లో నేరస్థుడు మిరప పంట, పత్తి పంటలో అక్రమంగా సాగు చేసిన 9 గంజాయి మొక్కలను అందజా 5-6 ఫీట్ల ఎత్తులో ఉన్న పచ్చి గంజాయి మొక్కల

# రెండు ఆటోలు ఢీ

**- ముగ్గురు మృతి**



**భూత్పూర్ సెప్టెంబర్ 18(జనంసాక్షి):** రెండు ఆటోలు ఢీకొని ముగ్గురు మృతి చెందిన ఘటన గురువారం చోటు చేసుకు ంది. మండలంలోని కొత్తమొల్గర సమీపం లోని తుల్జా భవాని తండా వద్ద రెండు ఆటోలు ఢీకొని ముగ్గురు మరణిం చగా, పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఖిల్లాగణపూర్ మండలం నుంచి ప్రయా ణికులను తీసుకొని మహబూబ్ నగర్ వెళు తున్న ఆటో తుల్జా భవాని తండా వద్ద ఎదు రుగా వస్తున్న ఆటోను ఢీ కొట్టింది. ఈ సంఘటనలో గట్టు కాడుపల్లి గ్రామానికి చెందిన వంశీ (24), నర్సింహారెడ్డి లు అక్కడి కక్కడే మరణించారు. మానాజీపేటకు చెంది న సక్రి అనే మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందింది. విషయం తెలుసుకున్న భూత్పూర్ ఎస్సై చంద్రశేఖర్ తన సిబ్బందితో సంఘ టనా స్థలానికి చేరుకొని గాయపడ్డ వారిని అంబులెన్సులో జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రమాద సంఘటన పై కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.



# రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

**- పుడమి ఫౌండేషన్ చైర్మన్ వెంకటపతి రాజు**



**మక్తల్, సెప్టెంబర్ 18 (జనంసాక్షి)** రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని పుడమి ఫౌండేషన్ చైర్మన్ వెంకటపతి రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 19 వ శుక్రవారం రోజు పుడమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మక్తల్ మార్కెట్ యార్డ్ లో నిర్వహించే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు. నిజాం ప్రభుత్వ నిరంకుశ దోపిడీ, అణిచివేత పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి అమరులైన తెలంగాణ అమరవీరులను స్మరించుకుంటూ స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## రూ.90 లక్షలతో బీటీ రోడ్డు పనులు ప్రారంభం



**రాజాపూర్, సెప్టెంబర్ 18(జనంసాక్షి) :** మండల పరిధిలోని సింగమ్మగూడ ఉమ్మడి గ్రామపంచాయతీలో గల ,మైసమ్మ కుంట తండా నుండి కేశ్యా నాయక్ తండ వరకు బీటీ రోడ్డు రూ.90లక్షల నిధులతో పనులు ప్రారంభించినట్లు శ్రీనివాస్ నాయక్ తెలిపారు. బీటీ రోడ్డు మంజూరు చేసినం దుకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి తాండా వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్లావత్ శ్రీనివాస్ నాయక్ , ధర్మ నాయక్ , రాందాస్ నాయక్, గణేష్ నాయక్ , పెంట్య నాయక్, భిక్య నాయక్, గోపాల్, గోపి, బాలాంజన్, నరేష్ నాయక్ ,శశిధర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అలుగు పారుతున్న రాజగోపాలపేట పెద్ద చెరువు

**మూడేళ్ల తరువాత నీరు చేరడంతో రైతుల్లో ఆనందం**



**నంగునూరు, సెప్టెంబరు 18(జనం సాక్షి)** సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలోని రాజగోపాలపేటలోని పెద్ద చెరువు అలుగు పారుతోంది. సిద్ధిపేట నియోజక వర్గంలోని అత్యంత పెద్ద చెరువుల్లో ఒకటైన రాజగోపాలపేట పెద్ద చెరువు మూడేళ్ల తర్వాత పూర్తి స్థాయిలో నీటితో కళకళలాడుతోంది. మూడేళ్ల తర్వాత చెరువు అలుగు పారుతుండటంతో ఈ ప్రాంత రైతుల్లో ఆనందం నెలకొంది. ఈ చెరువులో ఒకసారి నీరు చేరితే మండలంలోని వివిధ గ్రామాల్లో రెండేళ్ల వరకు సాగునీటికి కొరత ఉండదనే నానుడి ఉంది. ఈ ప్రాంతంలో కరవు పరిస్థితులను 1998లో అధ్యయనం చేసిన అప్పటి రవాణా శాఖ మంత్రి, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవతో సిద్ధిపేట కోమటి చెరువు మత్తడి నుంచి మందపల్లి వాగు ద్వారా వెళుతున్న నీటిని మిట్టపల్లి చెరువులోకి తరలించేందుకు నర్సాపూర్, రంగధాంపల్లి, మిట్టపల్లి, ముండ్రాయి గ్రామాల్లోని చెరువులను కలుపుతూ రాజగోపాలపేట పెద్ద చెరువులోకి కట్టు కాలువను తవ్వించారు. ఈ కట్టు కాలువను రూ.మూడు కోట్లతో తవ్వించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు కేవలం నాలుగు సార్లు మాత్రమే చెరువు నిండింది. ఇటీవల ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలకు వరద వచ్చి చేయడంలో రాజగోపాలపేట చెరువులోకి నీరు చేరడంతో చెరువు నిండుకుండలా మారింది. వరద వచ్చి చేరుతుండటంతో గురువారం ఉదయం నుంచి అలుగు పారుతోంది. దీంతో ఈ ప్రాంత రైతులు చెరువు వద్దకు వచ్చి గంగమ్మకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు.



# డిఐజి వస్తాడు... డబ్బులు కావాలి

**మండల పోలీసు అధికారి జబర్దస్తీ**

**ఇవ్వనందుకు జేసిబి, ఖాళి టిప్పర్ పోలీస్ స్టేషన్ కు తరలించిన వైనం**

**విలేకరులు నిలదీయడంతో బైండోవర్ చేసిన అధికారి**

**మాగనూర్ సెప్టెంబర్(జనం సాక్షి) :** డిఐజి పోలీస్ స్టేషన్ పరిశీలనకు వస్తున్నాడు డబ్బులు ఇవ్వాలి అంటూ మాగనూర్ మండల ఓ పోలీసు అధికారి టిప్పర్, జేసిబి యజమానులను జబర్దస్తీ చేసనట్లు తెలిసింది. సంఘటన బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. మీరు అక్రమంగా ఇసుక, మొరం మట్టి తరలిస్తున్నారని డిఐజి పోలీస్ స్టేషన్ పరిశీలనకు వస్తున్నాడు అందుకుగాను పోలీస్ స్టేషన్‌కు రంగులు వేయాలి ఇతర ఖర్చులు ఉంటాయని అందుకోసం మీరు డబ్బులు ఇవ్వాలని హుకుం జారీ చేసినట్లు ఆరోప ణలు ఉన్నాయి.. అయితే ఆ యజమానులు డబ్బు ఇవ్వ కపోవడంతో బుధవారం సాయంత్రం జేసిబి, ఒక ఖాళీ టిప్పర్‌ను మీరు అక్రమ ఇసుక,మొరం మట్టి రవాణా చేస్తున్నారంటూ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆవిషయం తెలుసుకున్న విలేకరులు సదరు పోలీస్ అధికారిని ఖాళీ టిప్పర్, జే.సి బి నీ ఎందుకు స్టేషన్‌కు తరలించారని లోడ్‌తో వెళు తున్న వాటిని ఎందుకు సీజ్ చేయడం లేదని ప్రశ్నించారు. అందుకు పోలీస్ అధికారి చిందులు వేస్తూ పెద్ద లా బుక్కు దొరుకుతుంది అధి చదువుకుని అడగండని చిర్రుబుర్రులాడారు. విషయం విలేకరులకు తెలిసి పోవడం తో టిప్పర్,



జేసిబినీ తహశీల్దార్ ముందు గురువారం బైండోవర్ చేసి మరోసారి అక్ర మంగా ఇసుక, మొరం మట్టి రవాణా చేస్తే లక్ష రూపాయల జరిమా నా విధిస్తామని వదిలి పెట్టారు. ఈ విషయం తెలిసిన మండల ప్రజలు రకరకాలుగా చర్చించుకుంటున్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

**- కార్యదర్శి రఘు స్వామి**



**కృష్ణ, సెప్టెంబర్ 18(జనం సాక్షి):** పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని పంచాయితీ కార్యదర్శి రఘు స్వామి అన్నారు.స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా మండలంలోని గుడెబల్లూర్ గ్రామం, జిల్లా పరిషత్ హైస్కూల్ పాఠశాల ప్రాంగణంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు కలిసి స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని పంచాయతీ కార్యదర్శి రఘ స్వామి అన్నారు. అనంతరం గ్రామ వీదుల్లో స్వచ్ఛత కార్య క్రమం నిర్వహించారు. పరిశుద్ధ కార్యక్రమంలో ప్రధా నంగా పరిసరాల పరిశుభ్రతపై మానవహారాలు, స్వచ్ఛతా అని ఇలాంటి ప్రభుత్వ కార్యాల పాలు విద్యాసంస్థల్లో, వార్డు వాడల్లో చెత్త మరుగు తరలించారు. ప్రజల శ్రమదానంతో పరిశుద్ధ పనులు చేపట్టారు విద్యార్థులకు పారిశుధ్యం పై అవగాహన కల్పించారు వస్త్ర సంచులు వినియోగించేలా అవగాహన కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘుస్వామి, పంచాయతీ స్టాఫ్, సి తిమ్మరాజు (తిమ్ము), కార్మికులు, వేంకటేష్, యల్లప్ప ,హుసెనప్ప, శీను, మహిళలు, తదితరులు పాల్గొన్నారు

## తోటి స్నేహితునికి ఆర్థికసాయం

**నంగునూరు, సెప్టెంబరు 18 (జనం సాక్షి)** నంగునూరు మండలంలోని మగ్దుంపూర్ గ్రామానికి చెందిన పంగ మహేందర్ తల్లి పంగ లచ్చవ్వ ఇటీవల మృతి చెందారు. నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న మహేందర్ తో కలిసి 2002-03 విద్యా సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు అండగా నిలిచారు. ఆపదలో ఉన్న తోటి మిత్రుడికి రూ.10 వేల నగదు, 50 కిలోల బియ్యం సంచిని గురువారం అంద జేసి మానవత్వాన్ని చాటుకున్నారు. చామంతుల నర్సింలు, గంగరబోయిన రాజుబాబు,అచ్చిన రవి, అచ్చిన హరికిషన్, బొంగు బాలరాజు, బచ్చన్నపేట శ్రీనివాస్, చిట్యాల రవికాంత్, కడారి యాదిరెడ్డి, కోరంపల్లి రజినీకర్ రెడ్డి, పాకాల భాస్కర్, పిల్లి రాజు, బండారి నిశాంత్ రెడ్డి, గుండా శ్రీనివాస్, బండారి దిలీప్ రెడ్డి, పాలేపు శ్రీనివాస్ గౌడ్, భీంరెడ్డి సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ పేదల ఆరోగ్యానికి భరోసా



**- కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ - కేశముల కృష్ణ**

**వెల్దండ సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** సీఎంఆర్ఎఫ్‌తో పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థికసాయం అ ందిస్తోందని కల్వకుర్తి మార్కెట్ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ అన్నారు. గురువారం వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన సుసూ గండ్ల విజయేందర్ రెడ్డి రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందింది. ఈ మేరకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 26,500 రూపా యల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేయడం జరిగింది. గుద్దటి లక్ష్మారెడ్డి, సుధాకర్ రెడ్డి, నెంట శ్రీను, మాడుగుల వెంకటయ్య, కాటిక రాములు, బండి కృష్ణయ్య, తక్కెళ్ళపల్లి కృష్ణయ్య, కొప్పు కృష్ణయ్య, కొప్పు బాలయ్య, వెంకటయ్య, లింగయ్య, ధన్వంతరి, హరిలాల్ నాయక్, సుధాకర్, తిరుపతి నాయక్, రమేష్, వెంకటేష్, అనిల్, ప్రవీణ్ నాయక్, శ్రీను, ప్రశాంత్, అరుణ్ పాల్గొన్నారు.

**ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో**

# మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం



**వెల్దండ సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** వెల్దండ మండలంలోని అజలాపురం గ్రామా నికి చెందిన కాలే గుండూరు యాదమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి తక్షణ ఆర్థిక కసహాయం కాలే జంగయ్యకు అందించారు.

ఈ కార్యక్రమ ంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధగోని రమేష్ గౌడ్,కొప్పు కృష్ణయ్య, కొప్పుల రవికుమార్, కాలే నరసింహ,కొర్వూర్ కుమార్, కేశ మౌని శంకర్,కాలే కొండల్ ,నల్లపల్లి నరసింహ, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్సలు అందక మూగజీవాలు మృత్యువాత

**ఉప తహసిల్దార్‌కు పాడి రైతుల వినతి**



**న్యాల్ కల్, సెప్టెంబర్ 18, (జనం సాక్షి) :** అత్యవసర సమయాల్లో చికిత్సలు అందక మూగ జీవాలు మృత్యువాత పడుతున్నాయని, మరికొన్ని మూగజీవాలు రోగాల బారినపడి మృత్యువుతో పోరా డుతున్నాయని,జీవాలకు సరైన వేళలో చికిత్సలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ.. మండ లంలోని డప్పూర్ గ్రామానికి చెందిన పలువురు పాడిరైతులు గురువారం ఉప తహసిల్దార్ రాజిరెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామంలో వందల సంఖ్యలో గేదెలు,మేకలు,గొర్రెలు, ఇతర జీవాలను ఆధారంగా చేసుకొని స్వయం ఉపాధి పొందుతూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. మండల,స్థానిక పశు వైద్యాధికారులకు పలుమార్లు విన్నవించిన సకాలంలో వైద్యం అందకపో వడంతో.. రూ: వందలు, వేలు చెల్లించి చికిత్స చేయించుకోవాల్సిన పరిస్థితి నెలకొందని వాపో యారు. ప్రైవేటు వ్యక్తుల చికిత్సల కారణంగా ఇటీవల ఓ పాడి గేదెకు సరైన చికిత్స అందక పోవడంతో పాలిచ్చే "చన్ను"ఊడి నేలవారిందని వాపోయారు. గ్రామంలోని పశు వైద్య ఉపకేంద్రానికి ప్రత్యేకంగా వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయాలని పాడి రైతులు విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో పాడిరైతులు ఇర్ఫాన్, ప్రభు,రమేష్,అరుణ్ గౌడ్, పాండుగౌడ్, రజినీకాంత్, రమేష్, తదితరులు ఉన్నారు.

## స్వచ్ఛత హి సేవలో బీజేపీ నాయకులు



**సదాశివపేట సెప్టెంబర్ 18(జనం సాక్షి)**
స్వచ్ఛత హి సేవ 2025 లో భాగంగా గురువారం పట్టణంలో బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావు ఆధ్వర్యంలో నాయకులు పరిసరాలను శుభ్రం చేశారు. పట్టణ ప్రధాన కూడలి వద్ద, రోడ్ల పైన ఉన్న చెత్త,పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇండ్ల తో పాటు చుట్టుపక్క పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంచడం వల్ల వ్యాధులు వ్యాపించకుండా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ కన్వీనర్ కోవూరి సంగమేశ్వర్,పట్టణ నాయకులు శ్రీశైలం యాదవ్,శ్రీనివాస్, శివ లింగం, శ్రీశైలం,మున్సిపల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ

**- మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి**



**సంగారెడ్డి, సెప్టెంబర్ 18 (జనం సాక్షి)** మునిపల్లి మండలంలోని పెద్ద చెల్మెడ గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణం కోసం గురువారం రాయికోడు మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహాయ సహకారాలతో ఆందోల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చురుకుగా కొనసాగుతున్నాయన్నారు. అంగన్వాడి పిల్లలకు పక్కా భవనాలు ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం ఆయన తెలిపారు. పిఎసిఎస్ చైర్మన్ దుర్గయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సతీష్ కుమార్, మాజీ ఎంపీటీసీ రాధా బాయి, గ్రామ శాఖ అధ్యక్షులు ప్రభాకర్, ప్రత్యేక అధికారి, డిఇ రవీందర్, ఐ పి ఆర్ మౌనిష్, బాలకృష్ణ జోషి, ఉపాధ్యాయురాలు రేణుక పాల్గొన్నారు.

# మత్తుకు కాదు.. భవిష్యత్తుకు ప్రాధాన్యం ఇవ్వాలి



ఒకప్పుడు డ్రగ్స్ ప్రభావం ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లో మాత్రమే ఉండేది, అయితే ఇప్పుడు అది గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించడం ఆందోళన కలిగించే అంశమని కలెక్టర్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల సంస్కృతి, సాంప్రదాయాలు కూడా దీనివల్ల దెబ్బతినే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు.విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకొని క్రమశిక్షణతో చదువుకుంటూ ముందుకు సాగాలని, నా జీవిత ఉన్నతి, నా కుటుంబ బాధ్యత,ఇవే నాకు ముఖ్యమని, డ్రగ్స్ కి నా జీవితంలో స్థానం లేదు అనే సంకల్పంతో ఉండాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. డ్రగ్స్ రహిత జిల్లాను నిర్మించడంలో విద్యార్థులే సైనికుల్లా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ డ్రగ్స్ రవాణా, వాడకం వంటి చట్టవిరుద్ధ కార్య కలాపాలపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. విద్యార్థులు అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనల గురించి నిర్భయంగా పోలీసులకు సమాచారం





అందించాలని కోరారు. 100 లేదా 112 నంబర్ ద్వారా సమాచారం ఇవ్వవచ్చని, ఇచ్చే సమాచారాన్ని రహస్యంగా ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు. విద్యార్థులు సమాజాన్ని మార్చగల శక్తి కలవారని, డ్రగ్స్ అనే అనర్థాన్ని తిప్పికొట్టడంలో వారు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. విద్యార్థులు దేశ భవిష్యత్తు, ఆరోగ్యంగా, సుస్థిర ఆలోచనలతో ఎదగాలి. డ్రగ్స్ అనే అగ్ని నుంచి మీరే మిమ్మల్ని రక్షించుకోవాలి. పోలీసులు మీతో ఉన్నారు, ధైర్యంగా ముందుకు రండి అని స్పష్టం చేశారు.

**డ్రగ్స్ రహిత అవగాహన గోడ పత్రిక ఆవిష్కరణ**

అనంతరం డ్రగ్స్ రహిత అవగాహన గోడ పత్రికను ఆవిష్కరించారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన డ్రగ్స్ రహితపై చిత్రలేఖన పోటీల్లో ఉత్తమ ప్రతిభ సాధించిన ఇద్దరు విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మదన్ మోహన్, నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాసులు,సీనియర్ లెక్చరర్లు అకాడమిక్ మానిటరింగ్ కోఆర్డినేటర్ అంజయ్య,కళాశాల యాంటీ డ్రగ్ కోఆర్డినేటర్ వనిత,నాగర్ కర్నూల్ సిఐ అశోక్ రెడ్డి,ఎస్ఐ గోవర్ధన్,కళాశాల అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మానవ సేవయే మాధవసేవ

**- రాగుల వీరారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు, ప్రాథమిక పాఠశాల, నాగరాజుపల్లి**

**నంగునూరు, సెప్టెంబరు 18( జనం సాక్షి)**
నిరుపేదలకు సేవ చేయడం అంటే భగవంతునికి సేవ చేయడమేనని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నాగరాజు పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాగుల వీరారెడ్డి పేర్కొన్నారు. నాగరాజు పల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు అనుముల వీరేశం మిత్రుడైన ఆద్య కంటి ఆసుపత్రి వైద్య నిపుణుడు డాక్టర్ బాలకిషన్ ఆధ్వర్యంలో గురువారం నాగరాజు పల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో విద్యార్థులు, గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి వైద్య నిపుణుడు డాక్టర్ బాలకిషన్ పాల్గొని విద్యార్థులకు కంటి పరీక్షలు చేసి మందులు అందించారు. ఈ సందర్భంగా కంటి వైద్య నిపుణుడు బాలకిషన్ మాట్లాడుతూ నిరుపేదలకు సేవ చేయడానికి తాము ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని చెప్పారు. తమ ఆసుపత్రి సేవలు వినియోగించుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. కంటి ఆపరేషన్ అవసరమైన వారిని ఆద్య కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అనుముల వీరేశం, గ్రామస్తులు పాల్గొని ఆద్య కంటి ఆసుపత్రి వైద్యులను సన్మానించారు.

## విద్యార్థులకు రీడింగ్ బుక్కుల అందజేత



**న్యాల్ కల్, సెప్టెంబర్ 18, (జనం సాక్షి) :** విద్యార్థులకు ఆంగ్లంలో కనీస సామర్థ్యం ఉండేందుకు.. ఉచితంగా రీడింగ్ బుక్కులను అందజేశారు. బుధవారం "తెలంగాణ ప్రజా పాలన" దినోత్సవం సందర్భంగా.. మండ లంలోని చాల్కి ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన 35 గురు విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయుడు బీ.శంకర్ స్వయంగా తయారుచేసిన ఆంగ్ల మాధ్యమ రీడింగ్ బుక్కులను మండల విద్యాధికారి మారుతి రాథోడ్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు చంద్రశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కిషన్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- సిడిసి చైర్మన్ రామ్ రెడ్డి**

**సదాశివపేట సెప్టెంబర్ 18(జనం సాక్షి)**
గ్రామీణ ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంద సిడిసి చైర్మన్ గడిల రాంరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధి ఇశ్రితాబాద్ గ్రామంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక నిధుల ద్వారా మంజూరైన 15లక్షల రూపాయిలతో సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మండలంలోని గ్రామాల అభివృద్ధికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ల సహకారంతో కృషి చేస్తామని అన్నారు. నాయకులు బలరాం శ్రీనివాస్,హాజీ బాబా,గ్రామ అధ్యక్షుడు కట్ట కోసే శ్రీనివాస్,గ్రామ నాయకులు రసూల్, నగేష్, నవీన్, రాజ్ కుమార్, శ్రీనివాస్, మనోహర్,డప్పు రేణుక,రాములు తదితరులు పాల్గొన్నారు.





## సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం ఆదర్శనీయం

- ఎంఈఓ సురేష్

**మల్దకల్ సెప్టెంబర్ 18 (జనంసాక్షి)**
మండల కేంద్రంలోనిమండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వి వెంకటేష్, నారాయణ ప్రభు, శుభ,రేణుక,క్రాంతి కుమార్,బుషిరాజు, కెవి జ్యోతి, విజయభాస్కర్ రెడ్డి, రిజ్వానా,అరుణ, శ్రీలత,జగదీష్,నల్లన్న, రాజేశ్వరిల ను మండల తహసిల్దార్ ఝాన్సీరాణి, మండలఅభివృద్ధి అధికారి ఆంజనేయరెడ్డి, మండల విద్యాధికారి సురేష్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరేష్ ,రమేష్ లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సురేష్ మాటా ్లడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం ఉపాధ్యాయులందరికీ ఆదర్శనీయమని తెలిపారు.ఉపాధ్యాయులు అందరూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటు అందించాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు




**కల్వకుర్తి సెప్టెంబర్ 18(జనం సాక్షి) :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న సేవా పక్వాడా కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి పట్టణంలోని సావిత్రిబాయి పూలె ఒకేషనల్ కాలేజీలో బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో చిత్రలేఖనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జూలూరి గీతారాణి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా గీతారాణి మాట్లాడుతూ ప్రపంచం మొత్తం ఎంతో ఉత్కంఠగా ఎదురుచూసిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా కాలేజీ విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరిగింది అని విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కళాశాల కరస్పాండెంట్ మేకల రాజేందర్,మాజీ కౌన్సిలర్గోగిలి పార్వతి, బిజెపి పట్టణ ఉపాధ్యక్షురాలు బోడ పావని,కళాశాల ప్రిన్సిపల్, లెక్చరర్లు,స్థానిక బిజెపి నాయకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుకు నష్ట పరిహారం చెల్లింపు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18(జనం సాక్షి) :**
నారాయణపేట పట్టణానికి చెందిన రైతుకు పెంటప్ప విద్యుత్ శాఖ మంజూరు చేసిన 40 వేల నష్ట పరిహారం చెక్కును గురువారం విద్యుత్ శాఖా డి ఈ శ్రీకాంత్ అందజేశారు. రైతు పెంటప్పకు చెందిన కోడెదూడ విద్యుత్ షాక్ తో 2024 సంవత్సరంలో మరణించింది.దాంతో విద్యుత్ శాఖ పెంటప్పకు తక్షణ సహాయం క్రింద 40వేల రూపాయల చెక్కును భారతీయ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో ఇప్పించారు.ఈ కార్యక్రమంలో బి కే ఎస్ నాయకులు వెంకొబా, అనంతరెడ్డి, సూర్యకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళల ఆరోగ్య పరిరక్షణకు స్వస్త్ నారీ సశక్త్ పరివార్

- మహిళలకు,చిన్న పిల్లలకు ప్రత్యేకంగా క్యాంపు నిర్వహణ

**మానవపాడు సెప్టెంబర్ 18 (జనం సాక్షి)**
స్వస్త్ నారి సశక్త్ పరివార్ కార్యక్రమంలో భాగంగా.. గురువారం మానవపాడు ప్రాథమిక ఆరోగ్య ఆసు పత్రిలో మహిళలకు చిన్నపిల్లలకు ప్రత్యేకంగా క్యాంపు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో చుట్టుప్రక్కల గ్రామాలలో వచ్చిన చిన్న పిల్లలకు,మహిళలకు వైద్య పరీక్షలను నిర్వహించారు. బిపి, షుగర్, టీబీ,క్యాన్సర్ వంటి రోగాలతో వచ్చిన వారికి, శ్యామ్ మామ్ చిన్నారులకు తక్కువ బరువు ఉన్న పిల్లలను పరిశీలించడం, వచ్చిన పేషెంట్లకు చాలామందికి రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగినదని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమాలను నిర్వహించి మహిళా మణులకు సంపూర్ణ వైద్యం అందించడమే లక్ష్యంగా క్యాంపు సక్సెస్ఫుల్లా ప్రోగ్రాం జరిగిందని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రసన్న రాణి అన్నారు. జిల్లాలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఒక రోజు క్యాంపు నిర్వహించి మహిళలకు వైద్య పరీక్షలు చేపడుతున్నామని, ప్రతి ఆసుపత్రిలో నిత్యం వైద్య సేవలు అందుబాటులో ఉంటూ ఈ కార్యక్రమాలు కొనసాగుతాయి అన్నారు. 160 మందికి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. టీబీ లక్షణాలు ఉన్నవారికి స్క్రీనింగ్ చేయడం జరిగినదని, మహిళలు ధైర్యంగా ముందుకొచ్చి తమకున్న రోగాన్ని తెలియజేస్తే వైద్య సేవలు అందించుటకు సిద్ధంగా ఉన్నామని వైద్యులు గురువారం తెలిపారు. ఈ క్యాంపుకు సంబంధించి ఆరోగ్య కేంద్రమునకు తీసుకొని రావడానికి రెండు 102 వాహనాలు వినియోగించినట్లు తెలిపారు. ఈ క్యాంపు ఉండడంతో పిల్లలకు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించుటకు డాక్టర్ అమీర్ మహిళలకు పరీక్షలతో పాటు వైద్య సేవలు అందించుటకు నిర్వహించడానికి డాక్టరు



హుస్సేన్ బి ప్రత్యేకంగా హాజరయ్యారు. ఈ క్యాంపులో డాక్టర్ హేమా మానస, డాక్టర్ హేమలత, డాక్టర్ యాకుబ్, డాక్టర్ రాఘవేంద్ర, డాక్టర్ తరుణ్, డాక్టర్ ఇంద్ర, డాక్టర్ అమూల్య, హెల్త్ సూపర్వైజర్స్ హెలెన్, అక్కమ్మ, చంద్రన్న, స్టాఫ్ నర్సు వర్షిన్, ఫార్మసిస్టు తిరుమలరావు, వివిధ గ్రామాల ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ పీఎస్‌కు ఎల్.ఈ.డీ. టీవీని అందజేసిన భీష్మరాజ్ ఫౌండేషన్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (జనం సాక్షి):**
నారాయణపేట రూరల్ పోలీసు స్టేషనులో సీసీ కెమెరాల పరిశీలన నిమిత్తం భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఫౌండే షన్ సభ్యులు గురువారం పోలీసు స్టేషనులో సబ్ ఇన్ స్పెక్టర్ రాముడు కు ఎల్.ఈ. డీ టీవీని అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యు లు గడ్డం తిప్పన్న మాట్లాడు తూ నారాయణపేట రూరల్ పీఎస్ లో సీసీ కెమెరాల పరి శీలన నిమిత్తం టీవీ అవసరం ఉందని ఎస్ఐ రాములు, సిబ్బంది గతంలో ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారని అందుకు స్పందించిన రాజ్ కుమార్ రెడ్డి గతంలో ఒక ఎల్.ఈ.డీ టీవీ,నేడు మరో ఎల్.ఈ.డీ టీవీని అందజే సినట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన సహాయం చేసేం దుకు తమ ఫౌండేషన్ ఎల్లవే ళలా ముందుంటుం దని పేర్కొ న్నారు. ఎల్.ఈ.డీ టీవీని అందజేసినందుకు చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డికి, సభ్యు లకు పోలీసు అధికారులు ధన్యవాదాలు తెలిపారు. టీవీ ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు హన్మంతు ముది రాజ్, కృష్ణ యాదవ్, ఎం.సం తోష్, అశోక్, వై.సంతోష్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## మరికల్‌లో స్వచ్ఛభారత్ అభియాన్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17(జనం సాక్షి):**



మరికల్ మండల కేంద్రంలో గురువారం సేవపక్షం - 2025 కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్ర మాన్ని మరికల్ మండల బిజెపి నాయకులు నిర్వహిం చారు. మరికల్ మండల అధ్యక్షుడు మంగలి వేణుగో పాల్, సేవా పక్షం మండల కన్వీనర్ రాజేష్ యాదవ్ ఆధ్వర్యంలో, మరికల్ మండ ల కేంద్రంలోని స్థానిక మాధవరం రోడ్డులో గల జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ పక్కన గల మొక్కల పక్కన ఉన్న చెత్తను తొల గించి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డోకూరు తిరుపతి రెడ్డి , మండల ప్రధాన కార్య దర్శి సురేందర్ గౌడ్ , ఓ బి సి మోర్చా జిల్లా ప్రధాన కార్యద ర్శి వడ్డె శ్రీరామ్, జిల్లా ఉపా ధ్యక్షులు శెట్టి మహేందర్ , సీమ శివ, చెన్నయ్య, వెంక టేష్, కుర్మన్న, ల్యాబ్ నర్సిం హా, నిఖిల్, రవి, గానేటి రఘు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయను



బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శ్యామ్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 (జనం సాక్షి) :**
పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని నారాయణపేట బిజెపి జిల్లా నూతన ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్ అన్నారు. తనను జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమించేందుకు సహకరించిన బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ,రాష్ట్ర నాయకులు కే. రతంగ్ పాండు రెడ్డి,జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు పి శ్రీనివాసులు,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ అధిష్టానం తన పై ఎంతో నమ్మకం ఉంచి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి పదవిలో నియమించిందన్నారు.ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని బిజెపిని జిల్లాలో పటిష్టం చేస్తానని రానున్న ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు.

**అంచెలంచెలుగా ఎదిగిన లక్ష్మీ....**
లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్ నారాయణపేట మున్సిపల్ కౌన్సిలర్ గా, ఉమ్మడి మహ బూబ్నగర్ జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగా, మూడు సార్లు రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శిగా, రెండు సార్లు వికారాబాద్ ఇన్చా ర్జిగా,నారాయణపేట జిల్లా మహిళా మోర్చా అధ్య క్షురాలుగా పనిచేశారు.తనకంటూ ఒక ప్రత్యేక స్థానం దక్కించుకుని అందరిలో కలిసిపోయి మంచి వాగ్ధాటితో ఆకట్టుకుని పార్టీ కోసం విశేష సేవలు అందించారు.అందుకే పార్టీ గుర్తించి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పదవిలో నియమించింది.

# మైనార్టీ గురుకులంలో సిఓఈ సెంటర్ ప్రారంభం






**దేవరకద్ర సెప్టెంబర్ 18(జనం సాక్షి)**
ప్రభుత్వ ఆధ్వర్యంలో సాధించబడిన మైనారిటీ గురుకుల కళాశాల నందు సీఓఈ (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్) సెంటర్ మైనార్టీ గురుకుల సెక్రెటరీ శ్రీ షఫీయుల్లా ఆదేశాల మేరకు గురువారం నాడు ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ వీరేంద్ర ప్రతాప్ విచ్చేసి సిఓఈ సెంటర్‌ను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో శంకరాచారి (సి డి ఎం డబ్ల్యూ ఓ )డాక్టర్ ఖజాబహుద్దీన్ (ఆర్.ఎల్.సి ఎంబీఎన్ఆర్) జమీర్ ఖాన్ మసూద్ విజిలెన్స్ అధికారులు జహీర్ 2 సలీం అకాడమిక్ ఆర్డినేటర్స్ హజీరా బేగం సిఓఈ టీజీఎంఆర్జె యూజీ ఎంబిఎన్ఆర్ ప్రిన్సిపాల్ రహమతుల్లా సిఓ ఈటిజిఎంఆర్జెసి దేవరకద్ర ప్రిన్సిపాల్ అధ్యాపకులు విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు ఈ సందర్భంగా మైనార్టీ విద్యార్థులకు సిఓఈ సెంటర్ నందు ఐఐటి మరియు ఎనీ టీ లాంగ్ టర్న్ కోచింగ్ ఇచ్చి ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా విద్యార్థులను పోటీ పరీక్షలకు సనహద్ధం చేసిన చేయడంతో పాటు ఆధునిక సౌకర్యాలతో కూడిన తరగతి గదులు వసతి భోజనం అందించి విద్యార్థులు సమగ్ర అభివృద్ధి సాధించడం లక్ష్యం అని నిర్వాహకులు తెలిపారు.

## ఎంఎల్ఏ పల్లాకు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం


**- ఆహ్వాన పత్రిక అందచేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉల్లెంగల ఏకానందం**



**చేర్యాల సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :**
ఉల్లెంగల సేవా ట్రస్ట్ అధ్వర్యంలో చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో జరగనున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి ఉల్లెంగల సేవా ట్రస్ట్ చైర్మన్ ఉల్లెంగల ఏకానందం గురువారం ఎమ్మెల్యేను కలిసి ఆహ్వాన పత్రిక స్వీకరించిన ఎమ్మెల్యే పల్లా తను తప్పకుండా ఉత్సవాలకు హాజరవుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉల్లెంగల సేవా ట్రస్ట్ చైర్మన్ ఏకానందం మాట్లాడుతూ.. ఆకునూరు గ్రామంలో అత్యంత విశిష్టత కలిగి యున్న పవిత్రమైన శ్రీ భవాని రుద్రేశ్వర ఆలయం లో జరగబోయే దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రతీ ఏటా లాగే ఈ సంవత్సరం కూడా అంగరంగా వైభవంగా నిర్వహిస్తామని, దీనికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ కి ఆహ్వాన పత్రిక అందచేయడం జరిగింది అని తెలిపారు. జరగబోయే దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు మండలంలోని అన్ని గ్రామంలోనీ ప్రజలు పాల్గొని ఆ అమ్మ వారి కృపా కటాక్షాలు అందుకోవాలని ఏకానందం విన్నవించుకున్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రానించాలి

**- మార్కెట్ కమిటీ చైర్మెన్ సుధాకర్ రెడ్డి**



**సంగారెడ్డి, సెప్టెంబర్ 18 (జనం సాక్షి)**
మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని రాయికోడు మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన రాయి కోడులో ఆరోగ్య మహిళ శక్యివంతమైన కుటుంబం కార్యక్రమంలో భాగంగా రాయికోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ... మహిళలు పురుషులతోపాటు ప్రతి రంగంలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్, డైరెక్టర్స్, మెడికల్ ఆఫీసర్, డాక్టర్స్, హాస్పిటల్ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు లయన్స్ క్లబ్ చేయూత

**నిత్యవసర సరుకుల కిట్‌లు పంపిణీ**





**మెదక్, సెప్టెంబర్ 18 (జనం సాక్షి):**
ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా ఇళ్లు నీట మునిగి తీవ్రంగా నష్టపోయిన గిరిజన కుటుంబాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ మెదక్ మంజీరా చేయూత అందించింది. హవేలి ఘనపూర్ మండలంలోని దూప్ సింగ్ తండాలోని 60 గిరిజన కుటుంబాలు, జిల్లా సరిహద్దులోని నడిమి తండాలోని 25 కుటుంబాలకు గురువారం లయన్స్ 320 డీ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ లయన్ కొల్కూరి జనార్ధన్రెడ్డి, మెదక్ మంజీరా అధ్యక్షులు వనపర్తి వెంకటేశం ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల కిట్లను అందజేశారు. మంచి నూనె, కారం, పసుపు, చింతపండు, కందిప్పు, రవ్వ, అటుకులు, పల్లీలు, అల్లంవెల్లుల్లి పేస్ట్, గోదుమ పిండి, చక్కెర, చాయ్పత్తి తదితర సరుకులు ఆ కిట్లో ఉన్నాయి. తమకు లయన్స్ క్లబ్ చేయూత అందించడం పట్ల గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు. లయన్స్ క్లబ్ బాధ్యులు మంగ నాగరాజు గౌడ్, బియ్యం కిషన్, జెన్న రాంచంద్రం, మధు, శ్రీపాల్ తదితరులు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు

**- ఆలయ ఈవో దీప్తి**



**మానవపాడు, సెప్టెంబర్ 18 (జనం సాక్షి)**
శ్రీ జోగులాంబ ఆలయంలో ఈనెల 22 నుంచి ప్రారంభమయ్యే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈవో దీప్తి గురువారం తెలిపారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని ఆమె అన్నారు. ఉత్సవాల్లో భాగంగా నవదుర్గ అలంకరణలో అమ్మవారి దర్భారు సేవ, కళ్యాణోత్సవం, చండీ హెూమం, తుంగభద్ర నదిహారతి, తెప్పోత్సవం ఉంటాయని ఆమె తెలిపారు.

## సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

**- యువ నాయకులు సాగర్ శెట్కార్**



**నాగలిగిద్ద సెప్టెంబర్ 19 (జనం సాక్షి) :** నారాయణఖేడ్ మండలం చాప్ట కే గ్రామానికి చెందిన శేరికర్ ఈరమ్మకి జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ ఆదేశాలతో సీఎం సహాయనిది నుండి మంజూరు అయిన 36 వేల చెక్కును గురువారం యువనేత సాగర్ శెట్కార్ లేదురా మీదుగా అందజేశారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజికవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ నందు, విజయ్ కుమార్ పటేల్, గోరక్ పటేల్, వాహిద్, ఎకనాథ్ తదితరులు పాల్గొన్నారు.


## సీజనల్ వ్యాధులను అరికట్టాలి : సిపిఎం



**కొమురవెల్లి సెప్టెంబర్ 18 (జనం సాక్షి) :** కొమురవెల్లి మండలంలోని 11 గ్రామాలలో సీజనల్ వ్యాధుల బారిన పడి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం పార్టీ కొమరవెల్లి మండల కార్యదర్శి తాడూరి రవీందర్ అన్నారు ఈరోజు సిపిఎం పార్టీ కొమరవెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్ కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగ్రామాలలో నీ అన్ని వీధులలో దోమల నివారణ మందులు పిచికారి చేయాలని, వీధులలో ఉన్న గడ్డికి గడ్డి మందు స్ప్రే చేయించాలని బురద ఉన్న పేస్లలో బ్లీచింగ్ పౌడర్ చల్లి కీటకాలను నివారించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడిగ కృష్ణారెడ్డి మండల కమిటీ సభ్యులు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల మాదిగ కుల సంఘం సదర్ పెద్దమనిషిగా యాదగిరి

**చేర్యాల సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :**
చేర్యాల పట్టణం స్థానిక అంబేద్కర్ కాలనీలోని ఎల్లమ్మ దేవాలయంలో మాదిగ కుల సంఘం ఆధ్వర్యంలో గురువారం కుల సదర్ పెద్దమనిషిగా మల్లిగారి యాదగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక సందర్భంగా మల్లిగారి యాదగిరి మాట్లాడుతూ.. తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలుపుతూ నాకిచ్చిన ఈ బాధ్యతను స్వీకరిస్తూ మాదిగ కుల సంఘం అభివృద్ధికోసం కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్త్యాల బాల్నర్సయ్య, భూమిగారి రత్నం, ముస్త్యాల కిష్టయ్య, గుడ్ల బాబు, ప్రభాకర్, మల్లయ్య, జూకయ్య, సూరయ్య, ఎర్రోళ్ల శ్రీనివాస్, దేవనందం, మహేందర్, రామగల్ల బాబు, నాగరాజు, నరేష్, రాజేందర్, బలసిద్దు, మధుకర్, కుల పెద్ద మనుషులు తదితరులు పాల్గొన్నారు.






## శరన్నవరాత్రి ఉత్సవాలకు ముఖ్యమంత్రిని ఆహ్వానం పలికిన కల్వకుర్తి ఉత్సవ కమిటీ

- ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు

**కల్వకుర్తి సెప్టెంబర్ 18 (జనం సాక్షి)**
కల్వకుర్తి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఈనెల 22 నుండి అంగరంగ వైభవంగా నిర్వహించే శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొనాలని కోరుతూ ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాదులో వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలు కప్పి సన్మానించి ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు గందె రవి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వాస శేఖర్, కంది ప్రవీణ్, పాపిశెట్టి శ్రీనివాస్, వేణు, వీరేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా సుంకాలపై ప్రతీకారం ఉండబోదు

- ఐఐఎం ఇండోర్ అధ్యాపకుడు డాక్టర్ అజీమ్ ఖాన్

**పటాన్చెరు సెప్టెంబర్ 18 (జనం సాక్షి)**


ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితుల దృష్ట్యా భారతదేశం అమెరికా సుంకాలపై ప్రత్యక్ష ప్రతీకార చర్యలకు దిగబోదని ఐఐఎం ఇండోర్ అర్థశాస్త్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మొహమ్మద్ అజీమ్ ఖాన్ అభిప్రాయపడ్డారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, ఆర్థిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'సుంకాల యుద్ధం: ఆర్థికవేత్తల దృక్పథం' అనే అంశంపై గురువారం ఆయన ఆన్ లైన్ ద్వారా ఆతిథ్య ఉపన్యాసం చేశారు. అధిక సుంకాలను దౌత్యం మార్గంలో చర్చల ద్వారా తగ్గించుకునేందుకు ఓవైపు ప్రయత్నిస్తూనే, మరోవైపు ఇతర దేశాలకు ఎగుమతి అవకాశాలతో పాటు దేశీయ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు మద్దతు ఇచ్చే మార్గాన్ని భారతదేశం అవలంబిస్తోందన్నారు. 2030 నాటికి ప్రపంచంలోని మూడు అగ్ర వాణిజ్య శక్తులలో ఒకటిగా ఎదగాలనే భారతదేశం యొక్క ఆశయాన్ని ఆయన నొక్కి చెబుతూ, ఎగుమతులలో ఒక ట్రిలియన్ డాలర్ల బలమైన ప్రపంచ సరఫరా గొలుసు ఏకీకరణ, స్థిరమైన, సేవల ఆధారిత వాణిజ్యంలో నాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకున్నామన్నారు.

## విద్యార్థులకు పలకల పంపిణీ

**నంగునూరుసెప్టెంబర్ 18,(జనం సాక్షి) :** ప్రైవేట్ విద్యాసస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందచడమే లక్ష్యమని ప్రధానోపాధ్యాయులు నాగయ్య అన్నారు సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఆరెపల్లి గ్రామంలో మండలం పరిషత్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న అర్ సంధ్య తన సొంత ఖర్చుతో పాఠ శాల విద్యార్థులకు పలకల పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు మాట్లా డుతూ విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు.దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నాగయ్య, ఉపాధ్యాయులు ఎల్లం,వెంకట్ ముఖ్య అతిథులు వీరారెడ్డి గట్లమల్యాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఆయిల్‌పామ్ సాగులో మరో ముందడుగు

- అంతర పంట సాగుతో అధిక లాభాలు
- కోకో, వక్క పంట సాగు ఎంతో మేలు చేస్తుంది..
- ఆంతర పంట కోకో సాగుకు రాయితి
- రైతులతో టెలికాన్ఫరెన్స్ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి)**
అయిల్ ఫామ్ సాగులో అంతర్ పంట వేయడం వలన ఎంతో మేలు జరుగుతుందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఇటీవల అశ్వరావు పేట కు వెళ్లి అయిల్ ఫామ్ సాగులో అంతర్ పంట సాగు అయిన కోకో వక్క పంటలను సందర్శించిన రైతులతో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. అయిల్ ఫామ్ సాగు చేయడం ఎంతో మేలు జరిగిందని మీరు అయిల్‌పామ్ సాగు చేసి నాల్గు సంవత్సరాలు గడిచిందని వాటి ఫలితాలు కండ్ల ముందు చూడటం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని అన్నారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం ఇంపోర్ట్ డ్యూటీ ని 28% ఉంటే దాన్ని 18% కి తగ్గించింది దీని బీజేపీ ప్రభుత్వం పై పోరాటం చేస్తామన్నారు. మీకు అయిల్ ఫామ్ సాగు లో ఎంతో అనుభవం ఉందని మీరు ఎంతో మంది రైతులకు స్ఫూర్తి, ఆదర్శం మని చెప్పారు.. ఇంకా మరికొంత మంది రైతు లకు మీ కల్ల ముందు జరిగిన ప్రత్యక్ష లాభాన్ని ఇతర రైతు లకు అవగాహన కలిపించాలని సూచించారు.. అశ్వరావు పేటకు అయిల్ ఫామ్ లో అంతర పంట సాగు తో ఎలాంటి ప్రయోజనం ఉందని మీరు చూసి వచ్చారు.. అయిల్ ఫామ్ లో కోకో సాగుకు ఎకరానికి 12వేల రాయితి ఉందన్నారు అదనంగా 80 వేల నుండి లక్ష రూపాయల వరకు ఆదాయం వస్తుందన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. కోకో పంట వేస్తే ఎంతో లాభదాయకంగా ఉంటుందన్నారు. అంతర్ పంట సాగు ని వేసుకువాలని సూచించారు.. ఇది అయిల్ ఫామ్ సాగు కు మరో ముందడుగని, అయిల్ ఫామ్ సాగుని మరింత ప్రోత్సహించాలని మిరే అయిల్ ఫామ్ బ్రాండ్ అంబాసిడర్లని చెప్పారు..రైతు లకు మేలు చేసే దిశగా అయిల్ ఫామ్ సాగు విస్తరణ పెంచే అడుగులు వేయాలని సూచించారు.. రైతు లకు మేలు జరిగే ఈ పంట కు రైతు లకు ఎల్లప్పుడూ నా సహాయ సహకారం ఉంటుందని అన్నారు.

## ప్రాణాలను పణంగా పెట్టిన దేవి సింగ్‌ని అభినందించిన జిల్లా ఎస్పీ

**మెదక్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 18 (జనం సాక్షి):**


మెదక్ జిల్లా రాజపేట్ బ్రిడ్జ్ వద్ద గంగమ్మ వాగు ఉద్ధృతంగా ప్రవహించిన సమయంలో, 10 మంది ప్రజలు బ్రిడ్జ్‌పై చిక్కుకుపోయిన వేళ, రాజపేట్ తండాకు చెందిన దేవిసింగ్ తన ప్రాణాలను పణంగా పెట్టి వారందరినీ సురక్షితంగా రక్షించారు. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు జిల్లా పోలీస్ కార్యాలయంలో దేవిసింగ్, అతని తండ్రి దనూజని, రాజపేట్ తండా మాజీ సర్పంచ్ కిషన్ ని ఘనంగా సన్మానించి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "మానవ సేవే మాధవ సేవ" అని ప్రతి ఒక్కరూ ఇతరులకు సహాయం చేయాలని, ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాల సమయంలో పరస్పర సహకారం అవసరమని ప్రతిపాదించారు. దేవిసింగ్ ధైర్యసాహసం దేశవ్యాప్తంగా గుర్తింపు పొందేలా అధికారులకు సూచనలు చేశారు.

## విద్యుత్ ప్రమాదాలు జరగకుండా రైతులు అప్రమత్తం

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి బ్యూరో సెప్టెంబర్18 జనంసాక్షి**
వర్షాకాలంలో ఎక్కువగా విద్యుత్ ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉంటుందని, కావున రైతులు అప్రమత్తంగా పంటపొలాల దగ్గరికి వెళ్లి క్రమంలో విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయం నుండి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వ్యవసాయ పంట పొలాలలో విద్యుత్ ప్రమాదాల నివారణ గురించి వనపర్తి జిల్లాలోని అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలతో దృశ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ పలు సూచనలు చేశారు. రైతులు విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా నివారించేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది గ్రామాల్లో విధిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యుత్ ప్రమాద మరణాల నుంచి రైతులను కాపాడాలని ఎస్పీ తెలిపారు. సమావేశంలో స్పెషల్ బ్రాంచి సీఐ, నరేష్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా చక్రధర్ గౌడ్

**సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి) :**


సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో రైతుల క్రాప్ లోన్ల రెన్యు వల్ విషయంలో రైతులు తీసుకున్న క్రాప్ లోన్ అసలు, ఇంట్రెస్ట్ పైసలు కట్టాలంటు ఇబ్బందులకు గురిచేస్తూ బ్యాంక్ సిబ్బందితో కొంత మంది దళారులు కలిసి వేధింపులకు గురిచేస్తున్నారని చిన్నకోడూరు రైతులు బిసివై పార్టీ తెలంగాణ రాష్ట నాయకులు చక్రధర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా, చక్రధర్ గౌడ్ సదరు బ్యాంక్ మేనేజర్ ను ఇట్టి విషయమై నిలదీయడం జరిగింది. ఇకపైన రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురిచేయ్యము అని బ్యాంక్ సిబ్బంది చెప్పడం జరిగింది. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలిగిన వారి పక్షాన పోరాడు తానని, రైతాంగానికిఅండగా ఉంటానని తెలిపారు..

## సెల్ ఫోన్‌లను బాధితులకు అప్పగించిన ఎస్సై

**మల్దకల్ సెప్టెంబర్ 18 (జనంసాక్షి)**
మండల పరిధిలోని చిన్నతండా గ్రామానికి చెందిన శంకర్ నాయక్,శేషంపల్లి గ్రామానికి చెందిన సుధాకర్ రెడ్డి, కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు గ్రామానికి చెందిన చిన్న తిమ్మయ్య సెల్ ఫోన్లు సెప్టెంబర్ 5న మల్దకల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.వెంటనే సెల్ ఫోన్ పోగొట్టుకున్న ప్రాంతం వివరాలతో బాధితుల పేరు, చిరునామా,గుర్తింపు పత్రం, ఓటిపి కోసం ఫోన్ నెంబర్ ను ఫిర్యాదులో పొందుపరచాలని సూచించారు.ఆయా వివరాలతో పోర్టల్ లో నమోదు చేసిన అనంతరం పోగొట్టుకున్న ఫోన్ పనిచేయకుండా బ్లాక్ చేసి, ఎవరు వినియోగిస్తున్నారో గుర్తించేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు.ఐఎం ఈ ఐ (ఇంటర్నేషనల్ మొబైల్ ఎక్విప్ మెంట్ ఐడెంటిటి) నంబర్ సహాయంతో సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని బాధితులకు గురువారం పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు ఎస్సై నందికర్ తెలిపారు.



# బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్




**చేర్యాల సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా రాష్ట్ర బిజెపి పార్టీ పిలుపుమేరకు సెప్టెంబర్ 17 తేదీ నుంచి అక్టోబర్ 2 తేదీ వరకు చేర్యాల మండలంలోని చుట్టుపక్కల గ్రామాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు అందులో భాగంగా సేవా పక్వాడ్ కార్యక్రమంలో చేర్యాల బిజెపి మండల అధ్యక్షుడు వడ్లకొండ సంజీవులు గౌడ్ ఆధ్వర్యంలో గురువారం కడవేర్గు గ్రామంలో శివాలయం వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించి, పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకలు ఉమారాణి విచ్చేసి మాట్లాడుతూ కరోనా సమయంలో పారిశుధ్య కార్మికులు స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహించినందుకు వారిని సన్మానించి కాళ్లు కడిగిన ఏకైక వ్యక్తి, గత 11 సంవత్సరాలు భారత దేశ గతిని మారుస్తున్న మోడీ, అతను చేస్తున్న అభివృద్ధి పథకాలను గ్రామ ప్రజలకు వివరించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బూరుగు సురేష్ గౌడ్, సీనియర్ నాయకులు ముచ్చంతుల సిద్ధారెడ్డి, సేవా పక్వాడ్ మండల కన్వీనర్ మడికొండ శ్రీనివాసరావు, కుర్రారం బాల నర్సయ్య, మండల ఉపాధ్యక్షులు బయ్యారపు యాదగిరి, పట్టణ కార్యదర్శి వెలుగుల వినయ్ కుమార్, బూత్ అధ్యక్షులు చల్ల బాల్ రెడ్డి,చిన్నమల్ల రాజు కందుకూరి శ్రీనివాస్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

**మల్దకల్‌లో స్వచ్ఛభారత్ చేసిన బిజెపి నేతలు**

**మల్దకల్ సెప్టెంబర్ 18 (జనంసాక్షి)**

దేశవ్యాప్తంగా 15 రోజులు సేవాపక్షంలోభాగంగా గురువారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి హాజరై మాట్లాడారు. దేశం స్వచ్ఛంగా ఉండడానికి ప్రధానంగా మోడీ ప్రధానమంత్రి తర్వాత భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా సెక్రెటరీ దామ నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యుడు తిమ్మన్న,జిల్లా కౌన్సిల్ మెంబర్ రెడ్డప్ప,జంగం రాజశేఖర్,మండల ప్రధాన కార్యదర్శి తిమ్మప్ప, బీజేవైఎం అధ్యక్షుడు శివప్రసాద్, శివప్రసాద్ గౌడ్,రాజు,రజక నరసింహులు,చంద్రన్న నరసింహులు పాల్గొన్నారు.



**మోడీ సేవాపక్షం అదుర్స్**

**- జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్**

**శివ్వంపేట సెప్టెంబర్ 18 (జనంసాక్షి)**

ప్రధాని మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా సేవ పక్షం కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు శివ్వంపేట మండల పార్టీ ఇంచార్జి కవిత రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రమైన శివ్వంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ కొండల్ రావు మండల అధ్యక్షుడు పెద్దపులి రవి, జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల, జిల్లా నాయకులు, మాజీ సర్పంచులు పన్నారెడ్డి, గోప్యా నాయక్, మండల ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మండల ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, కృష్ణ, నర్సాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి, యువ మోర్చా అధ్యక్షులు భాస్కర్, ఎస్టి మోర్చా అధ్యక్షులు భాస్కర్ నాయక్, ఎస్టి మోర్చా నాయకులు విఠల్ నాయక్, బూత్ అధ్యక్షులు రాంసింగ్ నాయక్, కిషోర్ రెడ్డి, రమేష్, వర్షిత్ గౌడ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులకు తరగని ఆస్తి విద్యార్థులే

**- ఎల్లెంకి శ్రీనివాసరెడ్డి, డీఈవో, సిద్ధిపేట**



**సిద్ధిపేట బ్యూరో,సెప్టెంబరు 18 (జనం సాక్షి)**

ఉపాధ్యాయులకు తమ ఉద్యోగ జీవితంలో తరగని ఆస్తి వారి వద్ద చదువుకున్న విద్యార్థులేనని సిద్ధిపేట జిల్లా విద్యాధికారి ఎల్లెంకి శ్రీనివాసరెడ్డి అన్నారు. చిన్నకోడూరు మండలం రామంచ ప్రాథమిక పాఠ శాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ షరీఫ్ ఉద్యోగ విరమణ వీడ్కోలు సమా వేశం గురువారం జరిగింది. ఇంఛార్జి ప్రధానోపాధ్యా యుడు యాంసాని వెంకట సురేశ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎల్లెంకి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయుల పనితీరుకు వారి ఉద్యోగ విరమణ సమావేశానికి హాజరయ్యే పూర్వ విద్యార్థులే నిదర్శనంగా నిలుస్తారన్నారు. జిల్లా పరిషత్ మాజీ ఛైర్ పర్సన్ వేలేటి రోజాశర్మ మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలకు 36 సంవత్సరాల పాటు బంగారు బాట వేసిన షరీఫ్ ను అభినందించారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ మాట్లాడుతూ మాట్లాడుతూ మంచి విద్యార్థులను తయారు చేయడంలో షరీఫ్ బృందం చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు.



టీఎన్ జీవో అసోసియేషన్ జిల్లా కోశాధికారి అశ్వక్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి షరీఫ్ చేసిన కృషి గొప్పది అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన అబ్దుల్లా షరీఫ్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని దాని సాధనకు కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కూరెళ్ళ శ్రీనివాస రెడ్డి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. పంచాయతీ రాజ్ డిప్యూటీ ఈఈ బ్రహ్మం, చిన్నకోడూరు మండల విద్యాధికారి సత్తు యాదవరెడ్డి, తిరుపతి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు లక్మయ్య, సత్తవ్వ, షౌకత్ ఆలీ, సముద్రాల శ్రీనివాస్, గుండా వేణుగోపాల్, గౌసోద్దీన్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యుడు పద్మారెడ్డి, ఉపాధ్యాయులు వరప్రసాద్, యాదయ్య, సునీత, నాగమణి, అబేదా బేగం, వాణి, స్వరూప, రామిని భాస్కర్, గంగా భవాని, కత్తి మల్లయ్య, నరేందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.



**ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది**

**- మండల విద్యాధికారి సత్యనారాయణ రావు**

**మెదక్, సెప్టెంబర్ 18 (జనం సాక్షి):**

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది... విద్యార్థుల భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్దేలా బోధన సాగించాలని కొల్చారం ఎంఈఓ సత్యనారాయణ రావు అన్నారు. మండల పరిధిలోని సంగాయిపేట ప్రాథమిక పాఠశాల నుంచి పదోన్నతి పై వెళ్లిన జె శోభారాణి ఆత్మీయ వీడ్కోలు సమావేశం గురు వారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి సత్యనారాయణ రావు ప్రాథమిక పాఠశాల సంగయిపేటలో పదోన్నతి పై వెళ్లిన జె .శోభారాణిని సంగాయిపేట పాఠశాలలో ఘనంగా సన్మానించారు. కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఉపేందర్ రెడ్డి, మండల విద్యాధికారి సత్య నారాయణ రావు మాట్లాడుతూ ఉద్యోగికి పదోన్నతి మరింత బాధ్యతను పెంచుతు ందన్నారు. చేసిన సేవలకు గుర్తింపు లభించినట్లు అవుతుందన్నారు. ప్రధానోపాధ్యాయులు దుర్గయ్య, ఉపాధ్యాయులు జ్యోత్స్న, దుర్గ ప్రసాద్, గీత,సత్యనారాయణ, ప్రభాకర్ రావు సిఆర్పి రాములు పాల్గొన్నారు.

## ఫేషియల్ రిజిస్ట్రేషన్ పరిశీలించిన డిఐఈఓ



**మల్దకల్ సెప్టెంబర్ 18 (జనంసాక్షి)**

మండల కేంద్రంలోనిప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి ఎం.హృదయ రాజు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల, అధ్యాపకుల ఫేషియల్ రిజిస్ట్రేషన్ యూడైస్,హెచ్ ఆర్ ఎంఎస్ పోర్టల్ లో సిబ్బంది డేటాను అప్డేట్ చేయాలని సూచించారు. విద్యార్థుల హాజరు శాతంను పెంచే విధంగా కృషి చేసి పాఠ్యంశాలను ఎప్పటికప్పుడు బోధిస్తూ అంతర్గత పరీక్షలు నిర్వహిస్తు ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా పలు రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో సమావేశం నిర్వహించి నిరంతర హాజరు శాతం వారికి భవిష్యత్ లక్ష్యాలపైన పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ జి.కృష్ణ, అధ్యా పకులు నరసింహులు,రామాంజనేయులు గౌడ్,గోవర్ధన్ శెట్టి,భాగ్యలక్ష్మి, మాధురి,రాఘవేంద్ర, శ్రీకాంత్, బాలకృష్ణ, సుధాకర్,నీలవేణి,రంగస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ నాగేంద్రంని కలిసిన డిసిసిబి అధ్యక్షుడు రాజేందర్ ప్రసాద్ యాదవ్

**శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 18 (జనం సాక్షి) :** ఇరిగేషన్ డిపార్ట్మెంట్ చీఫ్ ఇంజనీర్ నాగేంద్రంని ఇటీవల బాధ్యత తీసుకున్న సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసిన వనపర్తి డిసిసిబి అధ్యక్షుడు రాజేందర్ ప్రసాద్ యాదవ్ శాలువాతో సన్మానించారు. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ వెంకటరెడ్డి వనపర్తి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం వినోద్ యాదవ్, శ్రీరంగాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పి అశోక్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎల్ల స్వామి యాదవ్,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కావేరమ్మపేటలో రేపటి నుంచి గొర్రెల, మేకల సంత..

**- మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి**




**జడ్చర్ల, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో ప్రతి శనివారం నిర్వహించే పశువుల సంతతో పాటు నూతనంగా మేకల, గొర్రెల సంత ఏర్పాటు చేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి తెలిపారు. గురువారం మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ కావేరమ్మపేటలో ప్రతి శనివారం జరిగే పశువుల సంతలో గొర్రెలు, మేకల సంత ఏర్పాటు చేయడం జరిగిందని అందుకు గొర్రెలు, మేకలు అమ్మకము దారులు, కొనుగోలుదారులు అధిక సంఖ్యలో పాల్గొని సంతను విజయవంతం చేసి పురపాలక సంఘం అభివృద్ధికి పాలుపంచుకో వాలని కోరారు. కావేరమ్మ పేటలో కొన్ని ఏండ్లుగా కొనసాగుతున్న పశువుల సంతతో పాటు కొత్తగా ఏర్పాటు చేసిన గొర్రెలు, మేకల సంతకు మున్సిపాలిటీ ప్రజలు, పరిసర గ్రామాల ప్రజలు సహకరించాలని అన్నారు.

# 8వ రోజుకు చేరిన మహేంద్ర షోరూం ముందు నిరసన

**- జీవించే హక్కును కాలరాస్తున్న మహేంద్ర షోరూం యజమాన్యం**
**- ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు ఎండి. సుభాన్**



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 18(జనం సాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని మహేంద్ర షోరూం ముందు నిరసన కార్యక్రమం 8వ రోజుకు చేరుకుంది. గురువారము గద్వాల మహేంద్ర షోరూం ముందు నిరసనలో ఉమ్మడి పాలమూరు జిల్లా పౌర హక్కుల సంఘం అధ్యక్షుడు ఎండి. సుభాన్ మాట్లాడారు. హెూలీయ దాసరి బీచుపల్లి నీ జీవించే హక్కును కాలరాస్తున్నారని, గతంలో బీచుపల్లి గద్వాల మహేంద్ర షో రూమ్‌లో మహేంద్ర మ్యాక్స్ గూడ్స్ వెహికల్ తీసుకున్నాడని ఆ వెహికల్ స్టీరింగ్ రైట్ సైడ్ కు గుంజుతుందని గమనించిన అతని షో రూమ్ దగ్గరికి వెళ్లి ఈ వెహికల్ లో ప్రాబ్లం ఉందని చెప్పిన పట్టించుకోకుండా రిపేరు చేసి ఇచ్చామని చేతులు దులుపుకొని అతనిని వెళ్ళగొట్టినట్లు తెలిపారు. ఈ సమస్యను వివిధ ప్రజా సంఘాల నేతృత్వంలో జిల్లా రాష్ట్రస్థాయిలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన అన్నారు. పివైఎల్ జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య, హోలియా దాసర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఉప్పు అంజి, జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నం కొండల్, జిల్లా ఉపాధ్యక్షులు చిన్న ఆంజనేయులు, ఐజ మండల కోశాధికారి ఉప్పు జయన్న, ఉపాధ్యక్షులు వీరేష్, ప్రచార కార్యదర్శి ఉప్పు వీరేష్, కార్యవర్గ సభ్యులు సుధాకర్, ఎర్రవలి ఈశ్వరయ్య, చిన్న కొండ,బీచుపల్లి కుటుంబ సభ్యులతోపాటు వారి పిల్లలు పాఠశాలలో ఉండాల్సిన చిన్నారులు ప్లకార్డ్స్ పట్టుకొని నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

**దాసరి బీసన్నకు న్యాయం చేయాలి**

**- సామాజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్**



**మల్దకల్ సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని మహీంద్రా షోరూం నుండి గూడ్స్ వెహికిల్ తీసుకున్న దాసరి బీసన్న వాహనంలో లోపం ఉందని గమనించి షో రూమ్ వాళ్ళకు పలుమార్లు సమాచారం అందించిన పట్టించు కోలేదని, ఫలితంగా వాహనం కింద పడి తను వికలాంగుడిగా మారాడని అందుకు మహీంద్రా షో రూమ్ యాజమాన్యం నష్టపరిహారం చెల్లించాలని సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ డిమాండ్ చేశారు. గత ఎనిమిది రోజులుగా షో రూమ్ ముందు నిరసన వ్యక్తం చేస్తున్నపట్టించి కోకుండా ఉన్నారని,పేదవాడు మహీంద్రా వాహనం నడుపుతూ వికలాంగుడైన దాసరి బీసన్న ను ఆదుకోవాల్సిన బాధ్యత మహీంద్రా షో రూమ్ పై ఉందని,ఆయనకు నష్టపరిహారం చెల్లించాలని సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా దాసరి బీసన్న చేస్తున్న దీక్షకు గురువారం మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు.



# పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా జరగాలి

**- అదనపు కలెక్టర్ శీను**

**నారాయణపేట బ్యూరో సెప్టెంబర్ 18(జనం సాక్షి) :** పత్తి కొనుగోళ్లు సాఫీగా జరిగేందుకు చర్యలు చేపట్టాలని రెవెన్యూ జిల్లా అదనపు కలెక్టర్ ఎస్ .శీను అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో వ్యవసాయ, మార్కెటింగ్, ప్రణాళిక శాఖల అధికారులతో ఆయన సమీ క్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా జరిగేలా అవసరమైనా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులకు మద్దతు ధర కింద తగిన ధర లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం సీఎంఆర్‌పై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. డీఎస్పీ నల్లపు లింగయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, డీఆర్‌డిఓ మొగులప్ప, డిపీఎం సుధాకర్ పాల్గొన్నారు.



# రెవెన్యూ అదనపు కలెక్టర్ గాడి. మధుసూదన్ నాయక్

**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 18(జనం సాక్షి):** రెవెన్యూ అదనపు కలెక్టర్‌గా డి.మధుసూదన్ నాయక్ కలెక్టర్ కార్యాలయంలో గురువారం బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మహాత్మా గాంధీ రోడ్ హై స్కూల్ (వన్ టౌన్)ను సందర్శించారు. విద్యార్థులు ఏ విధంగా ఎక్కువ మార్కులు సాదించాలి మెలకువలను విద్యార్థుల కు చెప్పడం జరిగింది. భూత్పూర్, జడ్చర్ల, మహబూబ్ నగర్ అర్బన్ మండలాలు తిరిగి ఓటర్ జాబితా సవరణ 2025 పరిశీలన చేశారు. కలెక్టర్ కార్యాలయంలో అన్ని శాఖలు తిరిగి భవనం ఎక్కడైతే లీకేజి లు,మరమ్మతులకు అంచనాలు రూపొందించాలని రహదారులు, భవనాలు శాఖ ఎఇని ఆదేశించారు. అన్ని మండలాల తహసీల్దార్స్‌తో 1.రెవెన్యూ సదస్సులు మరియు భూ భారతి దరఖాస్తులను, ఓటర్ జాబితా 2025లో ఓటర్‌గా నమోదు,మార్పులు చేర్పులు దరఖాస్తులు పరిష్కరించాలని తహసీల్దార్స్‌ని ఆదేశించారు.

# భవిష్య భారత్ ఎల్‌టిఐ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వేరు చేసే పద్ధతులు

**- భవిష్య భారత్ ప్రాజెక్టు మేనేజర్ ఆనంద్ కుమార్**

**గట్టు, సెప్టెంబర్ 18 (జనం సాక్షి) :** గట్టు మండలం మల్లంపల్లి గ్రామంలో ప్లాస్టిక్ వేరు చేయడానికి పెద్ద ఇనుప బాటిల్ను ఏర్పాటు చేశారు. భవిష్య భారత్ ప్రాజెక్టు మేనేజర్ఆనంద్ కుమార్ గారు మాట్లాడుతూ, ప్లాస్టిక్ వేరు చేసే పద్ధతులు,ప్లాస్టిక్ వ్యర్థాలను ఇతర చెత్త,ఉదా: ఆర్గానిక్, మిగిలిన గ్లాస్, మెటల్ నుండి వేరు చేయాలి. ఇలా చెయ్యడం ద్వారా రీసైక్లింగ్ సుదీర్ఘంగా జరుగుతుందని అన్నారు. ఇంట్లో వాడిన ప్లాస్టిక్ బాటిల్లు, కవర్, ప్యాకేజింగ్ లాంటి వాటిని ఒకటి కట్టగా సేకరించాలి.ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిస్థాయిలోతగ్గించేందుకు పేపర్, బట్ట సంచులు వాడాలి అని అందరికీ వివరంగా చెప్పారు. డిపిఎం అమరేష్ బాబు, లల్లీ, వుడ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ప్రోగ్రామ్ సపోర్టివ్ ఆఫీసర్ మునిస్వామి, నాగరాజు, లక్ష్మన్న, చిరంజీవి అంగన్వాడి టీచర్లు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# మహాసభ విజయవంతం చేయండి : ఎమ్మార్పీఎస్



**వీపనగండ్ల, సెప్టెంబర్ 18 (జనం సాక్షి)** కొల్లాపూర్ నియోజకవర్గం లో ఈనెల 22న జరగబోయే వికలాంగుల చేయూత పెన్షన్ దారుల కోసం కొల్లాపూర్ నియోజకవర్గం సన్నాహక సభకు ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ వస్తున్నారని నియోజకవర్గ పరిధిలో పింఛన్దారులు భారీ సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని మండల ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మండల అధ్యక్షులు మీసాల రాజశేఖర్ మాదిగ మాట్లాడుతూ 22న కొల్లాపూర్ నియోజకవర్గంలో సన్నాహక సభకు విచ్చేస్తున్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ సభను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మొలకపల్లి నాగరాజు దయ్యపు రవివర్మ బండారి విష్ణు గడ్డల లక్ష్మణ్, గడ్డమీది రాముడు,దయ్యపు రాముడు మీసాల పాల్ ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్మికుల సేవలు వెలకట్టలేనివి

**- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు శాంతి కుమార్**



**జడ్చర్ల, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ సంస్థల్లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల సేవలు వెలకట్టలేనివని, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడంలో వారి పాత్ర కీలకమని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. శాంతి కుమార్ అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా గురువారం భారతీయ జనతా పార్టీ జడ్చర్ల పట్టణ మాజీ అధ్యక్షుడు సామల నాగరాజు ఆధ్వర్యంలో గురువారం మున్సిపాలిటీలోని కావేరమ్మపేట జిపి ఫంక్షన్ హాల్‌లో స్వచ్ఛ భారత్ నినాదంతో మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల సేవలను గుర్తించి వారికి ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమానికి హాజరైన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. శాంతి కుమార్ కార్మికులను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి మిఠాయి పంచిపెట్టారు. ప్రతాప్ రెడ్డి, మధు, శ్రీనివాస్ గౌడ్, కిట్టు, నడిమింటి శ్రీనివాస్, రాజు, అవినాష్, సామ్య నాయక్, నవీన్, శివ, రాఖి, చెన్నకేశవులు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని రక్షిద్దాం

**చిన్నంబావి సెప్టెంబర్ 18 జనం సాక్షి**

చిన్నంబావి మండల కేంద్రంలోని బెక్కెం గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ శక్తి కేంద్రం నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు ధారా సింగ్ హాజరయ్యారు. ధారా సింగ్, మండల ఉపాధ్యక్షుడు గణేష్ రెడ్డి, మండల నాయకులు గోపి నాయుడు, సాయి ప్రణీత్, దాసరి నారాయణ, వెంకటయ్య, యువ నాయకులు డిఎన్ రాము, హరికాంత్, సిబ్బంది పాల్గొన్నారు.



# యూరియా పంపిణీలో అక్రమాలు చేస్తే సహించేది లేదు

**వ్యవసాయ అధికారులే యూరియా టోకెన్లు రాయాలి**

**- టోకెన్ ఇచ్చిన ప్రతి రైతుకూ యూరియా ఇవ్వాలి : ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

**జడ్చర్ల, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** యూరియా పంపిణీలో డీలర్లు, అధికారులు ఎవరైనా అవకతవకలకు పాల్పడితే సహించేది లేదని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేసారు. రైతులకు వ్యవసాయ అధికారులే టోకెన్లు ఇచ్చి వాటి ప్రకారంగానే యూరియాను పంపిణీ చేయాలని, దీనికి భిన్నంగా ఎక్కడైనా జరుగుతుంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. నవాబుపేటలో యూరియా పంపిణీలో కోరమాండల్ డీలర్ చేసిన అవకతవకలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖాధికారి (డీఏఓ)ను కోరామని వెల్లడించారు. నియోజకవర్గంలో గత ఏడాది వానాకాలం ఖరీఫ్ సీజన్ మొత్తానికి ఇచ్చిన యూరియా కంటే అధికంగా యూరియాను ఇప్పటికే రైతులకు అందించామని గురువారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో అనిరుధ్ రెడ్డి తెలిపారు. గత ఏడాది ఖరీఫ్ లో సీజన్ మొత్తానికి 9 వేల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయగా ప్రస్తుతం ఇప్పటికే 9600 టన్నులకు పైగా యూరియాను రైతులకు అందించామని చెప్పారు. యూరియా పంపిణీలో అధికార యంత్రాంగం తీసుకున్న చర్యల కారణంగా ఎక్కడ కూడా యూరియా అధిక ధరలకు అమ్ముకోవడం, బ్లాక్ మార్కెట్ కు తరలించడం లాంటి సంఘటనలు జరిగినట్లు ఎక్కడా తన దృష్టికి రాలేదని తెలిపారు. అయినప్పటికీ రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి రైతులకు యూరియా సక్రమంగా పంపిణీ అయ్యేలా చూడాలన్నారు. యూరియా పంపిణీలో నిబంధనలకు భిన్నంగా అవకతవకలు జరుగుతున్నట్లు గుర్తిస్తే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది



– మండల విద్యాధికారి సత్యనారాయణ రావు

**మెదక్, సెప్టెంబర్ 18 (జనం సాక్షి):** ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది... విద్యార్థుల భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్దేలా బోధన సాగించాలని కొల్చారం ఎంఈఓ సత్యనారాయణరావు అన్నారు. మండల పరిధిలోని సంగాయిపేట ప్రాథమిక పాఠశాల నుంచి పదోన్నతిపై వెళ్లిన జె శోభారాణి ఆత్మీయ వీడ్కోలు సమావేశం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి సత్యనారాయణ రావు ప్రాథమిక పాఠశాల సంగయిపేట లో పదోన్నతి పై వెళ్లిన జె .శోభారాణిని సంగాయిపేట పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఉపేందర్ రెడ్డి, మండల విద్యాధికారి సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఉద్యోగికి పదోన్నతి మరింత బాధ్యతను పెంచుతుందన్నారు. చేసిన సేవలకు గుర్తింపు లభించినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీష్, సిబ్బంది ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



**ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**

**గట్టు, సెప్టెంబర్ 18 (జనం సాక్షి) :** గట్టు మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో గురువారం నాడు రాష్ట్ర కమిషనర్ ఆదేశాల మేరకు చేశాల మేరకు ఎంఈఓ వెంకటేశ్వర ఉద్యరంలో మండలంలోని ఉన్న ఏడు మందిని గట్టు మండల ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నిక చేశారు అనంతరం వారికి శాలువాతో అమౌంటు పూలదండతో ఘనంగా సన్మానించారు కార్యక్రమంలోని గట్టు స్పెషల్ అధికారి గోవిందరాజు గట్టు ప్రధానోపాధ్యాయుడు నల్లారెడ్డి ఉపాధ్యాయులు రంగన్న కేజీబీవీ ఎస్ఓ గోపిలత వివిధ పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం



**మహమ్మదాబాద్ /గండిడ్, సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** గండీడ్ మండల పరిధిలో గురువారం అశిరెడ్డిపల్లీ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమము ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో హరిచందర్ రెడ్డి సిడిపిఓ రాధిక సూపర్వైజర్ మల్లమ్మ శిశు సంక్షేమ అధికారి జరీనా బేగం వారు మాట్లాడుతూ,నూనె చక్కెర ఉప్పు వాడకం తగ్గించేలా ఆహారపు అలవాట్లు మార్చుకోవాలన్నారు.జింక్ ఫుడ్ వల్ల ఉబకాయం వస్తుందని ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారం పదార్థాలను తీసుకోవాలన్నారు. గ్రామాలలో ఉండే అంగన్వాడి కేంద్రాలలో అందించే పౌష్టిక ఆహారం స్వద్వినియోగం చేసుకోవాలన్నారు. డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ,అందరూ పరిశుభ్రతమైన ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో జరిగే ప్రీ స్కూల్ కార్యక్రమాలవల్ల పిల్లలు మంచి అలవాట్లు నేర్చుకుంటారు పిల్లల భవిష్యత్తుకు అంగన్వాడీ కేంద్రాలు పునాది లాంటిదని మండల విద్యాధికారి జనార్ధన్ తెలిపారు.ఈకార్యక్రమంలో ఎంపీడీవో హరిచంద్ర రెడ్డి,సిడిపిఓ రాధిక,సూపర్వైజర్ మల్లమ్మ,విద్య అధికారి జనార్ధన్,శిశు సంక్షేమ అధికారి జరీనా బేగం,మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, ఏఎన్ఎం చందన,అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# విష జ్వరాలతో మృతి చెందుతున్న పశువులు

**ఇ-గట్టు, సెప్టెంబర్ 18 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల్ నియోజకవర్గంలో గట్టు మండలం రాయపురం గ్రామంలో, అరగిద్ద గ్రామంలలో గత రెండు మూడు రోజుల నుంచి పశువులు విష జ్వరాలతో మృతి చెందుతున్నాయి. వివిధ గ్రామాల కు చెందిన రైతులు పాలెం రాజు, కోట పక్కన తిమ్మారెడ్డి, బాద్యాయాల తిమ్మప్ప, సంధ్యారాల నరసింహులు మల్లాపురం చిన్న భీమన్న, కిందికేరి కుళ్ళి నర్సింహుల, గార్ల పశువులు మృతి చెందాయి.పదుల సంఖ్యలో పశువులు మృతిచెందడం జరుగుతుంది. కనీసం గ్రామం వైపు డాక్టర్ రాకపోవడం విడురంగ ఉంది.రెండు మూడు రోజుల వ్యవధిలోనే పదుల సంఖ్యలో మృతి. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులలో ప్రతి గ్రామంలో పశువుల డాక్టర్లు అందుబాటులో ఉండి రైతులకు పశువులకు వచ్చే వ్యాధుల పైన అవగాహన కల్పించి వాటికి సంబంధించిన టీకాలను అందించగలరని గట్టు మండల ప్రజలు కోరుతున్నారు.



**బోధన అభ్యసన సామ్రాగ్రి మేళాలో**

# మొదటి బహుమతి అందుకున్న నల్లమల్ల వాసి



**- కల్ముల ఎల్లయ్య ఉపాధ్యాయుడు**

**అచ్చంపేట సెప్టెంబర్ 18 జనం సాక్షి:** బోధన అభ్యసన సామాగ్రి మేళా -జిల్లా స్థాయి మేళాలో గణిత శాస్త్రములో కల్ముల ఎల్లయ్య మాధవానిపల్లి అమ్రాబాద్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ మొదటి బహుమతి పొంది రాష్ట్ర స్థాయిలో గణిత శాస్త్రము విభాగంలో పాల్గొనేందుకు సెలెక్ట్ కావడం హర్షించదగ్గ విషయం. ఈ సందర్భంగా మాల ఉద్యోగుల ఐక్య వేదిక అచ్చంపేట డివిజన్ తరుఫున కల్ముల ఎల్లయ్య మాధవానిపల్లి కి అభినందనలు, తెలియజేస్తూ రాష్ట్ర స్థాయిలో కూడా మొదటి బహుమతి పొందాలని ఉద్యోగుల ఐక్య వేదిక అచ్చంపేట ఆకాంక్షించారు.

## గంజాయి సాగు.. నిందితుడు అరెస్ట్




వేర్లు, ఆకులు, బెరడు అన్నీ కలిపి మూడు కేజీలు వాటిని పోలీసులు స్వాధీనం చేసుకొని గట్టు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందని,నేరస్థుడు అయిన బస్వాపురం ప్రాణేష్ తోతినోనిదొడ్డి గ్రామం, అయిజ మండలం లో గురువారము గద్వాల సి ఐ. శ్రీను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి కోర్టు ఆదేశానుశారం జిల్లా జైలుకు పంపనైనదనీ, గంజాయి సాగును పూర్తిగా అరికట్టడానికి పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటామని, గంజాయి వంటి మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయనీ, గంజాయి సాగు చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవనీ, ప్రజలు కూడా మత్తు పదార్థాల నిర్మాణంలో భాగస్వాములు కావాలనీ, ఎక్కడైనా గంజాయి సాగు లేదా అక్రమ రవాణా లేదా విక్రయం కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలనీ గద్వాల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టంగుటూరి శీను తెలిపారు.

## కబడ్డీ, వాలీబాల్ లో సత్తా చాటిన గంగాపూర్ విద్యార్థులు

**- ప్రధానోపాధ్యాయులు అనంతప్ప**

**జడ్చర్ల, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** కబడ్డీ, వాలీబాల్ పోటీలలో మండల పరిధిలోని గంగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతప్ప తెలిపారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని బాదేపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జిఎఫ్) ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఆటల పోటీలలో వాలీబాల్ బాలుర అండర్ 17 విభాగంలో మంచి ప్రతిభను కనబరిచి ద్వితీయ స్థానం, కబడ్డీ పోటీలో హెూరాహెూరీగా పోరాడి ప్రథమ స్థానంలో గంగాపూర్ విద్యార్థులు నిలిచారని ప్రధానోపాధ్యాయులు అనం తప్ప తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అనంతప్ప మాట్లాడుతూ ఆటలలో రాణించిన విద్యార్థులు శారీరకంగా దృఢంగా ఉండి జీవితంలో కూడా రాణిస్తారని విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయుడు పిడి రవిని అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి, కిరణ్ కుమార్, జరీనా బేగం, జ్యోతి, మధు సూదన్ రెడ్డి, తిరుపతిరెడ్డి, షర్మిల, కవిత, శ్రీనివాసులు, నారాయణ విద్యార్థులను అభినందించారు.





## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 18 (జనం సాక్షి)**

శ్రీరంగాపూర్ మండలం వివిధ గ్రామాలకు చెందిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే తుడి మేగారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నరేందర్ రెడ్డి పి రాజా గౌడ్ అస్కాని రమేష్ బాలరాజ్ ప్రవీణ్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివకుమార్ గౌడ్ పుట్టినరోజు



**శివ్వంపేట సెప్టెంబర్ 18 జనంసాక్షి :** ప్రముఖ హైకోర్టు న్యాయవాది, శ్రీ గురుపీఠం ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఆయన అనుచరులు, అభిమానుల ఆనందోత్సవాల మధ్య గురవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శివకుమార్ గౌడ్ ఉదయమే వివిధ దేవాలయాలను సందర్శించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు వామన శర్మ, గురుపీఠం ట్రస్ట్ సభ్యులు జిన్నారం పెద్దగోని శ్రీనివాస్ గౌడ్, నోముల హనుమంతు, మారెళ్ళ మోహన్ రావు, రాజం భిక్షపతి యాదవ్, తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**సంగారెడ్డి టౌన్ సెప్టెంబర్ 18 (జనం సాక్షి) :** ఓ లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా మహిళ నిండు ప్రాణం బలైపోయింది. సంగారెడ్డి పట్టణం పోతిరెడ్డిపల్లి చౌరస్తా వద్ద రెడ్ సిగ్నల్ పడిన కూడా ఓ లారీ డ్రైవర్ లారీని ముందుకు అతివేగంగా తీసుకొచ్చాడు. అప్పుడే రోడ్డు దాటుతున్న ముగ్గురిని లారీ ఢీ కొట్టింది. ఈ ఘటనలో సదాశివపేటకు చెందిన విజయలక్ష్మి (56) లారీ వెనుక భాగంలో టైరు కింద పడి శరీరం నుజ్జునుజ్జయి అక్కడికక్కడే మృతి చెందింది. మరో ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలు అయ్యాయి. గాయపడ్డ ఇద్దరనీ సంగారెడ్డి రూరల్ పోలీసులు ఆస్పత్రికి తరలించారు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని పోలీసులు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అవ్వగా పోలీసులు ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

## సరిపడా యూరియా సరఫరా చేస్తాం

**- జిల్లా వ్యవసాయాధికారి డాక్టర్ శివప్రసాద్**

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 18( జనం సాక్షి)**



యూరియా కోసం ఆందోళన వద్దని రైతులకు సరిపడా యూరియా సరఫరా చేస్తామనిజిల్లా వ్యవసాయాధికారి డాక్టర్ శివప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో యూరియా సరఫరా జరుగుతున్న తీరుపై వ్యవసాయ శాఖ అధికారులు, పర్యవేక్షణ నిర్వహిస్తున్నారని తెలిపారు . జిల్లా లో 38873 మెట్రిక్ టన్నుల యూరియాకి ఇప్పటివరకు 31111 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయినట్లు ఆయన తెలిపారు. మండలాలలో 514 మెట్రిక్ టన్నుల యూరియా డీలర్ల వద్ద నిల్వ ఉండగా, మార్కుఫైడ్ శాఖ వద్ద బఫర్ స్టాక్ యూరియా 333 ఉన్నట్లు తెలిపారు. జిల్లాకు 6912 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రావాల్సి ఉందన్నారు. ఈ నెల ఆఖరి వరకు యూరియా సరఫరా అవుతుందని తెలిపారు. రైతులకు జిల్లాలోని అన్ని వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు రైతులకు టోకెన్లు అందజేసి యూరియా అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. టోకెన్లు తీసుకున్న రైతులకు మాత్రమే డీలర్లు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలి : కలెక్టర్

**సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి)**

గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఇందిరమ్మ ఇళ్లు గ్రౌండింగ్ ప్రక్రియ గూర్చి ఏంపిడిఓలు, ఎంపీఓ, హౌసింగ్ ఏఈ, మున్సిపల్ కమిషనర్లతో జూమ్ సమావేశం జిల్లా కలెక్టర్ కె. హైమావతి, జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లు గ్రౌండింగ్ ప్రక్రియ వేగం పెంచాలని తెలిపారు. పూర్తైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ హౌసింగ్ పిడి జయదేవ్ ఆర్య, డి పి ఓ దేవకీదేవి తదితరులు పాల్గొన్నారు.






## ఆరోగ్య కుటుంబమే .. దేశ సంక్షేమం

**- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**పాపన్నపేట, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):**

ఆరోగ్య వంతమైన కుటుంబమే దేశ సంక్షేమం అని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. గురువారం పాపన్నపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని పరిశీలించి,వైద్య సౌకర్యాల గూర్చి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ వైద్య ఆరోగ్య శాఖ శిబిరాలకు విశేష స్పందన లభిస్తుందన్నారు. మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం అంతా సంతోషంగా ఉంటుందని,కుటుంబం సంతోషంగా ఉంటేనే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. అందు కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా శిశు సంక్షేమం పై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి ఆరోగ్య వంతమైన సమాజం కొరకు శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 17 వ తేదీ నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు 15 రోజుల పాటు ప్రతి వైద్య కేంద్రం లోనూ నిరంతరం సేవలందించనున్నట్లు తెలిపారు. మహిళా శిశు ఆరోగ్యం కొరకు 14 రకాల సేవలు ఈ మెగా శిబిరం ద్వారా అందిస్తున్నట్లు వివరించారు. ఈసందర్భంగా వైద్యాధికారి అన్వర్,సిబ్బంది ఉన్నారు.



## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

**రాయికోడ్, సెప్టెంబర్ 18,(జనం సాక్షి)**

మండల పరిధిలోని చిమ్నాపూర్, నాగ్వార్ రాయికోడు తదితర గ్రామాల్లోని 2025 సంవత్సరానికి గాను గ్రామ గ్రామానికి పంపిణీ చేసిన నాణ్యమైన విత్తనాల కార్యక్రమంలో భాగంగా కంది పంటలను గురువారం వసంతపూర్ వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్త విజయలక్ష్మి మండల వ్యవసాయ అధికారి సారిక లు క్షేత్ర సందర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రైతులకు పలు సలహాలు సూచనలు చేశారు క్షేత్ర సందర్శనలో వ్యవసాయ విస్తరణ అధికారులు నిఖిలేష్, శివకుమార్, స్వాతి, పలువురు రైతులు పాల్గొన్నారు.


## ఓటర్ల జాబితా కోసం కొనసాగుతున్న ప్రక్షాళన



**న్యాల్ కల్, సెప్టెంబర్ 18, (జనం సాక్షి) :** జిల్లా పాలన, ఎన్నికల అధికారి కలెక్టర్ ఆదేశం మేరకు.. మండలంలో తాజా ఓటర్ల తుది జాబితా కోసం ప్రక్షాళన కొనసాగుతోంది. న్యాల్‌కల్‌లోని తహసిల్దార్ కార్యాలయంలో గురువారం ఉప తహసిల్దార్ రాజిరెడ్డి పర్యవేక్షణలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ రావు, గ్రామ పాలన అధికారులు (జీపీఓ), బూత్ లెవెల్, తదితరుల అధికారుల బృందం ఓటర్ల జాబితాను ప్రక్షాళన కార్యక్రమం చురుకుగా కొనసాగుతుంది.

## అంధకారం .. ప్రమాదానికి ఆస్కారం

**పాపన్నపేట, సెప్టెంబర్18 (జనంసాక్షి) :** అ దారిలో అంధకారం .. ప్రమాదానికి ఆస్కారం గా మారింది . మెదక్ – బొడ్మట్ పల్లి ప్రధాన రహదారి పాపన్నపేట బస్టాండ్ నుండి ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వరకు వెళ్లే రహదారి మార్గంలో రోడ్డు ప్రక్కన వీధి దీపాలు సరిగా లేక అంధకారం నెలకొంది. కొన్ని చోట్ల దీపాలు ఉన్న సరియైన వెలుతురు లేదు . రాత్రిపూట పాపన్నపేట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి వెళ్లే వారు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరారు.



## ఆరోగ్య కార్యక్రమాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్

**రాయికోడు,సెప్టెంబర్18,(జనం సాక్షి)**



మండల కేంద్రమైన రాయికోడు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూరి సుధాకర్ రెడ్డి శక్తివంతమైన ఆరోగ్య మహిళ కుటుంబం కార్యక్రమం వైస్ చైర్మన్ వినయ్ కుమార్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్, స్థానిక మెడికల్ ఆఫీసర్, పలువురు ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. సందర్భంగా చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు శక్తివంతంగా ధైర్యంగా ఉండాలని, మహిళల ముఖ్య పాత్ర ప్రతి ఇంట్లో ఉండుందని, మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఆయన కోరారు కార్యక్రమంలో పలువురు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ ధర ప్రకారం పరిహారం చెల్లించాలి

**- పవర్ గ్రిడ్ భూ బాధిత రైతుల వినతి**

**ఝరాసంగం,సెప్టెంబర్18(జనం సాక్షి):** తమ భూములలో పవర్ గ్రిడ్ యజమాన్యం నెలకొల్పుతున్న విద్యుత్ టవర్లకు మార్కెట్ ధరలకు అనుగుణంగా పరిహారం చెల్లించాలని గురువారం స్థానిక తహసిల్దార్ తిరుమలరావుకు భూ బాధితులు వినతిపత్రం అందించారు. నాగేందర్ పాటిల్, సంగమేశ్వర్, నర్సింలు, సిద్ధప్ప, లక్ష్మారెడ్డి, తదితరులు ఉన్నారు.

